# కానిస్టేబుల్ టూ జూనియర్ లెక్చరర్

నియామక పత్రాన్ని చూపుతున్న శ్రీకాంత్

- మూడు కొలువు కొట్టిన శ్రీకాంత్

వేములవాడ, మార్చి 19: వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించిన ఎలగందుల శ్రీకాంత్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. కరీంనగర్ జిల్లా రామడుగుకు చెందిన ఎలగందుల శ్రీకాంత్ ఎంఏ చరిత్ర పూర్తి చేశారు. అయితే 2012లో పోలీస్ కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయ్యారు. కాటారం, కరీంనగర్, వేములవాడ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తూనే ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు హాజరవుతూ వచ్చారు. 2024లో గ్రూప్-4 ఉద్యోగాన్ని సాధించారు. అంతటితో ఆగకుండా 2025లో నిర్వహించిన జూనియర్ లెక్చరర్ ఉద్యోగంలో అర్హత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా ఎంపిక కావడంతో ఇటీవల ఆయన హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. వేములవాడ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ విధుల నుంచి వైదొలిగి, సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా బాధ్యతలు స్వీకరించారు. మూడు ఉద్యోగాలు సాధించిన శ్రీకాంత్ గ్రూప్ వన్ లక్ష్యంగా ప్రయత్నిస్తున్నానని వెల్లడించారు.

## ముగిసిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

తెలంగాణ చౌక్, మార్చి 19: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిసినట్లు డీఐఈవో వై శ్రీనివాస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 16 కేంద్రాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా పరీక్షలు సజావుగా జరిగినట్లు ఆయన వెల్లడించారు. బుధవారం జరిగిన చివరి పరీక్షలో 4,203 మంది విద్యార్థులకు గానూ 4,058 మంది పరీక్షకు హాజరు కాగా 145మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసుల బందోబస్తు మధ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

## మత్తుకు బానిస కావొద్దు

చందుర్తి, మార్చి 19: యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం సర్కిల్ పరిధిలో ఇటీవల గంజాయి కేసుల్లో పట్టుబడ్డ నిందితులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.కేసుల్లో పట్టుబడ్డ వారు తమ నేర ప్రవృత్తిని మార్చుకోవాలన్నారు. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## తహసీల్దార్ బదిలీ

కోనరావుపేట, మార్చి 19: మండల కేంద్రంలో తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న విజయప్రకాశ్‌రావు వేములవాడకు బదిలీ అయ్యారు. వేములవాడలోని ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా పని చేస్తున్న బీ వరలక్ష్మి కోనరావుపేట తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## బాధ్యతల స్వీకరణ

ఎల్లారెడ్డిపేట, మార్చి 19: మండల తహసీల్దార్‌గా డీ సుజాత బుధవారం పదవీ బాధ్యతల స్వీకరించారు. వేములవాడ రూరల్ తహసీల్దారుగా విధులు నిర్వర్తించిన సుజాత బదిలీపై ఎల్లారెడ్డిపేటకు వచ్చారు. ఆర్ఐ శ్రావణ్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, సిబ్బంది ఆమెకు మొక్క అందజేసి స్వాగతం పలికారు.

## ఒకరిపై కేసు

ఎల్లారెడ్డిపేట, మార్చి 19: గొల్లపల్లిలో బుధవారం ఏఎస్ఐ సత్యనారాయణ పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో పాలిథిన్ సంచుల ఇసుక లోడ్‌తో ఉన్న టాటా ఏస్ వాహనాన్ని ఆపి అనుమతి పత్రాలపై ఆరాతీశాడు. అనుమతి పత్రాలు లేనందున డ్రైవర్ గండికోట వెంకటేశ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ సంగెం బాలవ్వ, W/o. నర్సయ్య, R/o. రహింఖాంపేట గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన కూలిన ఇల్లు దీని యొక్క H.No. 3-7/1, దీని యొక్క ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం: 242.68 చ.గజాలు, రహింఖాంపేట గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-03-2025 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ జెట్టి శైలజ, D/o. కనకయ్య, W/o. పిట్టల శేఖర్, R/o. సితనగర్, గోదావరిఖని టౌన్, రామగుండం మండలం, పెద్దపల్లి జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం దీని యొక్క ప్లాట్ నెంబరు: 33, దీని యొక్క విస్తీర్ణం: 142 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 409Cఇ & 411Cఇ, జగిత్యాల రోడ్, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-03-2025 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Chidhirey Rajendraprasad, S/o. Ramalingam, Aged 38 Yrs, Occ: Business, R/o. 8-117, Nizamabad v/o Konaraopet M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The open plots No's. 14 & 15, Areas: 150 Sq.yds & 173.50 Sq.yds, Total Area: 323.5 Sq.Yds, in sy.no. 530/C, situated at Nampally Revenue village, Vemulawada Town & Mandal, Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: 20 feet wide Road
South: open plot no. 13
East: 18 feet wide Road
West: open plot no's. 7,8 & 9

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Enuganti Devaiah, S/o. Lasmaiah, Aged 51 Yrs, Occ: Business, R/o. 2-91, Pallimaktha, v/o Konaraopet M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The open plot No. 6, Area 264.25 Sq.yds eq to 221.97 Sq.Mtrs, in sy.no. 356/ఆ, situated at Marupaka Revenue village, Vemulawada Town & Mandal, Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: open plot no. 7
South: 25 feets wide Road
East: 20 feets wide Road
West: open plot no. 57

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

# కాంగ్రెస్ తెచ్చిన కరువు

వీర్నపల్లి మండల కేంద్రంలో పాదయాత్ర చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- పాలన చేతగాకనే రైతులకు నీటి కష్టాలు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య
- సాగు నీటి కోసం శ్రేణులతో కలిసి నిరసన
- రాయినీ చెరువు నుంచి వీర్నపల్లి దాకా బైక్‌ర్యాలీ
- మండల కేంద్రంలో పాదయాత్ర
- పాల్గొన్న కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

వీర్నపల్లి, మార్చి 19: ఎన్నో ఆశలతో వేసిన పంటలు నీరందక ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లుతున్నాడని, ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారు తెచ్చిన కరువేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మండిపడ్డారు. కాంగ్రెస్ పెద్దలకు పాలన చేతగాకనే ఎనుకటి మాదిరి సాగునీటి కష్టాలు పునరావృతమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయినీ చెరువు ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, పార్టీ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. మద్దిమల్ల రాయినీ చెరువు వద్ద బైక్‌ర్యాలీని ఆగయ్య ప్రారంభించగా, వీర్నపల్లి దాకా కొనసాగింది. అనంతరం రైతులతో సంతకాల సేకరణ చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. తర్వాత పాదయాత్రగా తహసీల్ కార్యాలయానికి వెళ్లి, కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య, కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ జిల్లాలో మెట్ట ప్రాంతమైన వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాలకు సాగు నీరందించేందుకు మల్కపేట రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల పథకం కోసం బీఆర్ఎస్ హయాంలో అప్పటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్ రూ.166 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. వీర్నపల్లి మండలం మద్దిమల్లలోని రాయినీచెరువు, కంచర్లలోని పోతరాయిని చెరువు, వన్‌పల్లిలోని హన్మయ్య చెరువులు నింపి ఎగువ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని భావించినట్లు చెప్పారు. కిలోమీటరున్నర నిడివి గల అటవీప్రాంతానికి అనుమతులు లేక పనులు నిలిచిపోయాయని, అదే సమయంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యగా రైతులపై వివక్ష చూపుతూ సాగు నీరందించేందుకు సరైన దృష్టిని పెట్టడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో దేశవిదేశాల్లో ఉన్న యువ రైతులు స్వగ్రామాలకు చేరుకోగా, ప్రస్తుతం వారంతా తిరిగి వలస వెళ్లే పరిస్థితులు ఎదురయ్యాయని మండిపడ్డారు. రానున్న 15 రోజుల్లో మంచి నీటి కటకట మొదలయ్యేలా ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ మీద కోపంతో కాళేశ్వరం ప్రాజెక్టు కింద పంట పొలాలను బీడు భూములుగా మార్చిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గుగులోత్ కళ, బంజార సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్, నేతలు శ్రీరాంనాయక్, మల్లేశం, రఫీ, రాములు, దేవరాజు ఉన్నారు.

రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య

# సంఘ సభ్యుల సంక్షేమమే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

గంభీరావుపేట, మార్చి 19: సంఘ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా జిల్లా బ్యాంకు చైర్మన్‌గా మూడు పర్యాయాల పాటు సేవలు అందిస్తూ వారికి అందుబాటులో ఉన్నానని నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం ఏర్పాటు చేసిన మహాజన సభ కార్యక్రమానికి కొండూరు హాజరై మాట్లాడారు. దేశంలోని ఆయా సహకార సంఘాల్లో ప్రస్తుతం 40కోట్ల కుటుంబాలు సభ్యత్వం పొంది ఉన్నాయన్నారు. సంఘాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో అన్ని కార్యకలాపాలను సహకార సంస్థలకు అప్పగించేందుకు భారత సహకార సంస్థ ముందుకు అడుగులు వేస్తుందన్నారు. సంఘాల సభ్యులు ఏ ఒక్క రాజకీయ పార్టీలకు చెందిన వారు కాదని.. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వారిపై వివక్ష చూపిస్తుందన్నారు. ప్రజల అభిప్రాయం మేరకు అధికారులతో ప్రభుత్వం తన సేవలు అందించాలన్నారు. కార్యక్రమం లో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, కొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ భూపతి సురేందర్, వైస్ చైర్మన్ రామాంజగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, డైరెక్టర్లు కృష్ణారెడ్డి, రాజవీర్, దేవారెడ్డి, మురళి, రాజిరెడ్డి, అంజిరెడ్డి, భీమ్లా, సీఈవో రాజిరెడ్డి, రైతులు కొమిరిశెట్టి లక్ష్మణ్, హన్మంతరెడ్డి, మల్లేశం, రాజు, ఎగదండి స్వామి, నారాయణ, తదితరులు ఉన్నారు.

## చేపల వేటకు వెళ్లి.. మృత్యు ఒడిలోకి..

ఎల్లారెడ్డిపేట, మార్చి 19: మానేరు వాగులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపూర్‌కు చెందిన కముటం ఉదయ్‌కిరణ్(32) సెంట్రింగ్ పనులు చేస్తుండేవాడు. అప్పుడప్పుడు చేపల వేటకు వెళ్లేవాడు. ఈ నెల 17న ఇంటి నుంచి వెళ్లిన ఉదయ్‌కిరణ్ తిరిగి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. బుధవారం మానేరువాగులో మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యులు విలపించారు. ఉదయ్ భార్య సరళ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇద్దరిపై కేసు నమోదు

ఇల్లంతకుంట, మార్చి 19: ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణపై పాత వీడియోలను ఎడిట్ చేసి ఇతరులను రెచ్చగెట్టే విధంగా వాట్సాప్‌లో ప్రచారం చేసిన పెద్దలింగాపూర్‌కు చెందిన కముటం శ్రీధర్, పసుల బాబుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ బుధవారం తెలిపారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాఘవరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## లింగ నిర్ధారణ నేరం: డీఎంహెచ్‌వో

వేములవాడ, మార్చి 19: లింగనిర్ధారణ చట్టపరమైన నేరంగా పరిగణిస్తామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను ఆమె తనిఖీ చేశారు. ఎక్కడైనా లింగనిర్ధారణ చేసినట్లు రుజువైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ డిప్యూటీ డీఈఎంవో రాజ్‌కుమార్, బాలయ్య, డీఈవో మహేశ్ ఉన్నారు.

## భక్తుల చెంతకే రాములోరి తలంబ్రాలు

కలెక్టరేట్, మార్చి 19: శ్రీ రామనవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవ తలంబ్రాలను ఆర్టీసీ కార్గో ద్వారా భక్తుల ఇంటి వద్దకే అందజేస్తున్నామని సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాశ్‌రావు తెలిపారు. బుధవారం సిరిసిల్ల బస్టాండ్‌లో తలంబ్రాల బుకింగ్ రసీదు పుస్తకాలను ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. కల్యాణ తలంబ్రాలు బుకింగ్ కోసం భక్తులు సిరిసిల్ల బస్టాండ్‌లోని కార్గో కార్యాలయం, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ఏజెంట్ వద్ద రూ.151 చెల్లించి రసీదు పొందాలని సూచించారు. తలంబ్రాల బుకింగ్ కోసం సదరు నంబర్లను (9154298576, 915429 8577, 9492448189) సంప్రదించాలన్నారు.

## నేడు రాజన్న సన్నిధిలో తలనీలాలకు వేలం

వేములవాడ, మార్చి 19: వేములవాడ రాజన్న సన్నిధిలో తలనీలాలను సేకరించుకునేందుకు వేలంపాటను గురువారం ఆలయ అధికారులు నిర్వహించనున్నారు. 2023-25 రెండేండ్ల గానూ ₹19కోట్ల ఎనిమిది వేలకు హక్కులు దక్కించుకున్న కాంట్రాక్టర్ గడువు ఏప్రిల్ 12తో ముగియనున్నది. అయితే ఆలయంలో భక్తుల సమర్పించే తలనీలాలను 2025-27 రెండేండ్లకు గానూ బహిరంగ వేలం, టెండర్ పద్ధతిన నిర్వహిస్తున్నారు. ఇప్పటికే జనవరి 21, ఫిబ్రవరి 4న రెండుసార్లు వేలం నిర్వహించగా ఎవరూ ముందుకు రాలేదు. గురువారం మరోసారి నిర్వహిస్తుండగా ఇప్పటివరకు ఎముందస్తు బహిరంగ వేలంలో పాల్గొనేందుకు బిడ్ ఎవరు దాఖలు చేయలేదని ఆలయ అధికార వర్గాలు తెలిపాయి.

## ఇఫ్తార్ విందుపై సమావేశం

చందుర్తి, మార్చి 19: ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై తహసీల్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్ ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇక్కడ ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్, ముస్లింలు, తదితరులు ఉన్నారు.

# కాలువ నిర్మాణం పూర్తి చేయాలి

- రైతులకు సాగునీరందించాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న చాడ వెంకటరెడ్డి

ఇల్లంతకుంట రూరల్, మార్చి19: రంగనాయకసాగర్ నుంచి వచ్చే ఎల్ఎం6 కెనాల్ నిర్మాణం చేసి ఇల్లంతకుంట, తంగళ్లపల్లి మండలాల్లోని 12 గ్రామాల రైతుల సాగు భూములకు నీళ్లందించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. పెద్దలింగాపూర్ సబ్‌స్టేషన్ దగ్గర ఎల్ఎం6 కెనాల్ కోసం రైతులు గత 16రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చాడ మాట్లాడుతూ, మరో ₹3.19 కోట్లు ఖర్చు పెట్టి కాలువ నిర్మాణం చేస్తే 9,500ఎకరాల భూములకు సాగునీళ్లు అందుతాయన్నారు. కాలువ నిర్మాణం జరిగితే రైతులు బాగుపడతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మంద సుదర్శన్, బోయిని అశోక్, భూంరెడ్డి, మంద అనిల్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి

సిరిసిల్ల టౌన్, మార్చి 20: బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపేలా అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని సీపీఐ కేంద్ర కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెబ్లీలో ఆమోదం తెలుపడం హర్షణీయమన్నారు. ఇక్కడ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుంటి వేణు, నేతలు బోయిని అనిల్, లక్ష్మణ్, రాకేశ్, సురేశ్ ఉన్నారు.

## మొదటితరం పట్వారీ సుధాకర్‌రావు మృతి

వేములవాడ, మార్చి 19: వేములవాడ మొదటితరం గ్రామ అధికారి (పట్వారీ)గా పని చేసిన గుండర్సు సుధాకర్‌రావు(84) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. వేములవాడ గ్రామ అధికారిగా ఆయన 1980 నుంచి 2001 వరకు సేవలందించారు. 2001లో అప్పటి ప్రభుత్వం పట్వారీలను గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతి కల్పించిన క్రమంలో ఆయన ఉద్యోగ విరమణ పొందారు. ఆయన సతీమణి కూడా 11 నెలల క్రితమే మృతి చెందింది. సుధాకర్‌రావు మృతిపై మున్సిపల్ మాజీ చైర్పర్సన్లు రామతీర్థపు మాధవి, నామాల ఉమా, నేతలు ప్రతాప రామకృష్ణ, పొలాస నరేందర్, అల్లాడి రమేశ్, నరాల దేవేందర్, నరాల శేఖర్, రామతీర్థపు రాజు సంతాపాన్ని తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై సంబురాలు

వేములవాడ: మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రుద్రంగి: మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

వేములవాడ/రుద్రంగి/చందుర్తి, మార్చి 19: ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ నాయకులు జిల్లాలో బుధవారం సంబురాలు జరుపుకొన్నారు. ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వేములవాడలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేములవాడలోని తిప్పాపూర్ బస్టాండ్ నుంచి కోరుట్ల బస్టాండ్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాకేశ్, మండలాధ్యక్షుడు జింక శ్రీనివాస్, నేతలు ఉన్నారు. అలాగే రుద్రంగి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా చందుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. ఇక్కడ మండలాధ్యక్షుడు తర్రె శంకరయ్య మాదిగ, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

## 'పది' విద్యార్థులకు రామన్న కానుక

- గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా పరీక్షా ప్యాడ్లు అందించిన మాజీ మంత్రి కేటీఆర్

సిరిసిల్ల రూరల్, మార్చి 19: సిరిసిల్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదో తరగతి విద్యార్థులకు చిరుకానుక అందిస్తున్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఏటా పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని జడ్పీహెచ్ఎస్‌లో 65మంది విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నాయకులు గుగ్గిళ్ల అంజయ్యగౌడ్, సిలివేరి నర్సయ్య, ఆవునూరి వెంకట్రాములు, సిలివేరి చిరంజీవి, కొక్కిరాల ఆగంరావు, శ్రీనివాస్, నక్క ప్రేమ్, ఐలయ్య, కొల్లాపూరి నరేశ్, వినయ్. విన్నబాబు ఉన్నారు.

## 'గేట్'లో 70వ ర్యాంకు

లిఖిత

ఇల్లంతకుంట రూరల్, మార్చి19: గేట్ పరీక్షా ఫలితాల్లో ఇల్లంతకుంట మండలం వల్లంపట్లకు చెందిన దొడ్ల లిఖిత సైకాలజీ విభాగంలో ఆల్ ఇండియా 70వ ర్యాంకు సాధించింది. లిఖిత ప్రస్తుతం ఢిల్లీలోని డీఆర్డీవోలో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నది.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సిరిసిల్ల టౌన్, మార్చి 19: రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిరిసిల్లలోని రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.10వేల కోట్లు కేటాయించాలన్నారు. రెడ్లలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లయ్యపై అనర్హత వేటు వేయాలన్నారు. సమావేశంలో రెడ్డి సంఘం ఉపాధ్యక్షుడు ఎగుమామిడి కృష్ణారెడ్డి, గుల్లపల్లి నరసింహారెడ్డి, డబ్బు తిరుపతిరెడ్డి, గడ్డమీద ప్రసాద్‌రెడ్డి, కూతురు వెంకట్‌రెడ్డి, లక్కిరెడ్డి కమలా